FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

# TELUGU (CODE: 007)

## Class - X (2020 - 21)

## Model Paper

**Time: 3Hrs** **Total: 80 Marks**

## విభాగం – ఎ

1. క్రింది గద్యాంశములను చదివి ఏదైనా ఒక్కటి ఎన్నుకొని ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి 5×1=5

(అ) కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఆంధ్ర భాషకు చేసిన సేవ ఎనలేనిది. పంతులుగారికి ముందు నవలా రచనలేదు. వారు రచించిన 'రాజశేఖర చరిత్ర' తెలుగులో ప్రసిద్ధి గాంచినదీనవల. మహాకవి కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలము'ను తెలుగలోకి అనువదించారు. ఆంధ్రకవుల చరిత్ర, స్వీయచరిత్ర మొదలగు వీరి రచనలు తెలుగు భాషలో కొత్త పోకడలను సృష్టించాయి. స్త్రీల అణచివేత, అస్పృశ్యత వంటి దుర్మార్గాల మీద ఉద్యమించారు. స్త్రీలను చదివించడం, బాల్యవివాహాలను, వితంతువులకు మళ్ళీ పెండ్లి చేయడం, అవినీతి, లంచగొండితనాన్ని వ్యతిరేకించడం, పెళ్ళిళ్లలో దుబారా ఖర్చులను విమర్శించడం వంటివి కందుకూరి కార్యక్రమాలు. కందుకూరి వారికి పట్టుదల ఎక్కువ. అనుకున్న పనిని సాధించే వరకు నిద్రపోయే మనస్తత్వం కాదు వారిది. కందుకూరి వీరేశలింగం పంతులుగారి భార్య రాజ్యలక్ష్మిగారు కూడా సంఘసేవకురాలే. స్త్రీ సమాజానికి వీరిరువురు చేసిని సేవ చాలా గొప్పది. వీరిరువురు స్త్రీ సమాజానికి ప్రాత:స్మరణీయులు. వీరేశలింగం పంతులుగారు 'గద్యతిక్కన' బిరుదంతో గణుతికెక్కారు. కందుకూరి వారు 1848 లో జన్మించి 1919లో మరణించారు. కందుకూరి వీరేశలింగం పంతులు గారిని సాహితీవేత్తగా, సంఘ సంస్కర్తగా మన తెలుగు జాతి గుర్తించండి.

ప్రశ్నలు:

i. కందుకూరి వీరేశలింగం పంతులుగారు రచించిన నవల ఏది?

అ) రాజుగారి చరిత్ర ఆ) రాజశేఖర చరిత్ర ఇ) కందుకూరివారి చరిత్ర ఈ) రాఘవేంద్ర చరిత్ర

ii. కందుకూరివారు ఏ సంవత్సరంలో జన్మించారు?

అ) 1848లో ఆ) 1748లో ఇ) 1648లో ఈ) 1908లో

iii. 'అభిజ్ఞాన శాకుంతలము' అనే నాటకం రచించింది ఎవరు?

అ) భవభూతి ఆ) మాఘకవి ఇ) కాళిదాసు ఈ) రామదాసు

iv. కందుకూరి వారి బిరుదు ఏది?

అ) పద్యతిక్కన ఆ) నటనా తిక్కన ఇ) హాస్యతిక్కన ఈ) గద్యతిక్కన

v. కందుకూరి వారి కార్యక్రమాలు ఏవి?

అ) స్త్రీలను చదివించడం ఆ) బాల్యవివాహాలను రూపుమాపడం

ఇ) అవినీతిని, లంచగొండితనాన్ని వ్యతిరేకించడం ఈ) పైవన్నీ

(ఆ) ప్రతి జాతికి ఒక సంస్కృతి ఉంటుంది. ఒక దేశంలోని జాతి ఆచార వ్యవహారాలు, పండుగలు, సంప్రదాయాలు, కళలు, నీతినియమాలు, మత విశ్వాసాలు.. అన్నీ కలిసి సంస్కృతి అవుతాయి. కొందరు సంస్కృతినే నాగరకత అని వ్యవహరిస్తున్నారు. నాగరకత వేషభాషల్లోనూ, అలవాట్లలోనూ కనిపిస్తుంది. సంస్కృతి అంతరంగమనే భావం కూడా ఉంది. పాశ్చాత్యుల సంస్కారానికీ

www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice

...ముల సంస్కారానికీ చాలా తేడా ఉంది. భారతీయ సంస్కృతి అత్యంత ప్రాచీనమైనది. వేదకాలం నాటిది. భారత జాతుల్లో ఆర్యులున్నారు. ద్రావిడులున్నారు. అయినా భారతీయ సంస్కృతిలో ఏకత్వం ఉంది.

www.FirstRanker.com www.FirstRanker.com

మన దేశంలో అనేక మతాలు, కులాలు, జాతులున్నప్పటికినీ భారతీయ సంస్కృతి చెక్కుచెదరకుండా తన ఉనికిని నిలుపుకుంటూనే ఉంది. విభిన్న సంస్కృతలలో ఏకత్వం ఉండటమే భారతీయ సంస్కృతి విశిష్టత. భారతీయ సంస్కృతిలో కూడా వైవిధ్యాలు కనబడతాయి. కన్నడిగుల సంస్కృతి వేఱు. తమిళుల సంస్కృతి వేఱు. మలయాళీల సంస్కృతి వేఱు. తెలుగువారి సంస్కృతి వేఱు. ఉత్తర భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు వేఱు.

ఒక జాతి నిర్వీర్యం కాకుండా ఆత్మ బలాన్ని సమకూర్చుకోవడానికి సంస్కృతి తోడ్పడుతుంది. మానవుడు సంఘజీవి. మానవ సేవయే మాధవ సేవ అని బోధించింది మన దేశ సంస్కృతి. ప్రతి మనిషికి తల్లి, తండ్రి, గురువు – ఈ ముగ్గురూ ప్రత్యక్షదైవాలు. ఇది మన భారతీయ సంస్కృతి.

ప్రశ్నలు:

i. కొందరు సంస్కృతిని ఏమని వ్యవహరిస్తున్నారు?

అ) న్యాయం ఆ) నాగరికత ఇ) సంప్రదాయం ఈ) ఆచారం

ii. అత్యంత ప్రాచీనమైనది ఏది?

అ) ప్రపంచ సంస్కృతి ఆ) తెలుగు సంస్కృతి ఇ) విదేశ సంస్కృతి ఈ) భారతీయ సంస్కృతి

iii. సంఘజీవి ఎవరు?

అ) దానవుడు ఆ) దేవతలు ఇ) మానవుడు ఈ) ఎవరూకాదు

iv. ప్రత్యక్ష దైవాలు ఎవరు?

అ) తల్లి ఆ) తండ్రి ఇ) గురువు ఈ) పైవన్నీ

v. ప్రతి జాతికి ఇది ఉంటుంది?

అ) ఒక సంస్కృతి ఆ) ఒక పండుగ ఇ) ఒక ధర్మం ఈ) ఒక న్యాయం

2. క్రింది గద్యాంశములను చదివి ఏదైనా ఒక్కటి ఎన్నుకొని ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించి రాయండి

(అ) 5×1=5

www.FirstRanker.com

అది తెల్లదొరల పరిపాలనా కాలము. మన సాహితీ సంస్కృతులకు ఆదరణలేదు. మన సాహిత్యం అప్పటికే కొంత విదేశీయుల పాలయినది. మన సాహిత్యమంతా రాగి రేకులపై తాటి ఆకులపై వ్రాయబడి ఉండేది. సామాన్యుడికి ఆనాడు సాహిత్యం అందుబాటులో ఉండేది కాదు. మహారాజులు రామాయణాది గ్రంథాలను డబ్బిచ్చి వ్రాయించుకొని భద్రపరచుకొనే వారు.

క్రమంగా ముద్రణాలయాలు అవతరించాయి. విజ్ఞానం వివిధ రీతులలో విస్తరించింది. 1746లో జర్మనీలో 'హాలీ' నగరంలో 'రెవరెండ్ బెంజిమన్ ఘూల్జ్' అనే ఫాదర్ తెలుగులో 'బైబిలు' ముద్రించాడు. 1772లో మద్రాసుకు ముద్రణాలయం వచ్చింది. 1807లో తెలుగు వ్యాకరణ గ్రంథం మొట్టమొదట అచ్చయింది. సి.పి.బ్రౌన్ నిరంతర దీక్ష కారణంగా పెక్కు తాటాకు గ్రంథాలు, వ్రాత పుస్తకాలు ముద్రణ భాగ్యమునకు నోచుకున్నాయి. 1820 లో పుదూరు సీతారామశాస్త్రిగారు 'పెద్ద బాల శిక్ష' అచ్చు వేశారు. 1827లో 'కాలేజిప్రెస్' వారి 'శబ్దమంజరి' తెలుగు లిపిలో అచ్చయింది. బ్రిటన్‌లో ప్రచురణాలయాల వల్లనే వారి వాఙ్మయానికి ఒక చరిత్ర ఏర్పడింది. ఇంగ్లండులో 15వ శతాబ్దిలో వెలసిన 'కాక్సన్' ఆ దేశ సాహిత్యానికి ఎంతో సేవ చేశారు. కాబట్టి ఒక దేశము యొక్క జాతీయత, ఆదర్శాలు, అభిలాషలు ప్రచారం కావాలంటే దానికి వాఙ్మయమే సాధనం

FirstRanker.com
Firstranker's choice
వేరు కాలం మారింది. పూర్వంవలె సంస్కృతం చదివేవారు లేరు. భాషలో మార్పువస్తూ ఉన్నది. ప్రాచీన,
www.FirstRanker.com www.FirstRanker.com
తాళపత్ర – వ్రాత కావ్యాలు సామాన్యులకు అర్థమయ్యే పరిస్థితిలేదు. అందరికి మూల గ్రంథాలు చదివి అర్థం చేసుకొనే జ్ఞానం లేదు. అన్నింటికీ టీకలు. వ్యాఖ్యానాలు, అనువాదాలు, వివరణలు అవసరమయింది.

ప్రశ్నలు:

i. ఒకప్పుడు సామాన్యునికి ఏది అందుబాటులో ఉండేదికాదు?

అ) కథ ఆ) సాహిత్యం ఇ) రామాయణం ఈ) భారతం

ii. పెద్దబాలశిక్షను అచ్చువేసినవారు ఎవరు?

అ) గాజుల సత్యనారాయణ ఆ) సిరివెన్నెల సీతారామశాస్త్రి

ఇ) పుదూరు సీతారామశాస్త్రి ఈ) దేవులపల్లి కృష్ణశాస్త్రి

iii. వివిధ రీతులలో విస్తరించింది ఏది?

అ) విజ్ఞానం ఆ) ధర్మం ఇ) వ్యాపారం ఈ) మలేరియా

iv. ఏ సంవత్సరంలో శబ్దమంజరి తెలుగు లిపిలో అచ్చయింది?

అ) 1927లో ఆ) 1727లో ఇ) 1627లో ఈ) 1827లో

v. పూర్వంవలె దీనిని చదివేవారు లేరు – ఏది?

అ) ఫ్రెంచ్ ఆ) సంస్కృతం ఇ) హిందీ ఈ) తెలుగు

**(ఆ)** 1833లో స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్‌లో ఆల్‌ఫ్రెడ్ బెర్నాల్డ్ నోబెల్ జన్మించాడు. ఇతడు పరిశోధకుడిగా, పారిశ్రామిక వేత్తగా ఎన్నో విజయాలు సాధించాడు. పొగలేని తుపాకీని కనిపెట్టాడు. సుమారు ఎనభైకి పైగా ఫ్యాక్టరీలు స్థాపించి అత్యంత సంపన్నుడయ్యాడు. ఈ మహామేధావి 20 లక్షల పౌండ్లను ఒక నిధిగా ఏర్పాటు చేసి ఆ నిధిపై వచ్చే వడ్డీతో వివిధ రంగాలలో ప్రతిభావంతులకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాడు. 1901లో ఈ అవార్డుల ప్రదానం ప్రారంభమైంది. శాంతి, సాహిత్య, వైద్య, భౌతిక, రసాయన రంగాలకు మొదట్లో ఈ అవార్డు ఇచ్చేవారు. తరువాత ఆర్థిక శాస్త్ర రంగానికి కూడా ఈ బహుమతి ఇవ్వడం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నోబెల్ వర్ధంతి రోజైన డిశంబరు 10న స్టాక్‌హోంలో ఈ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. స్టాక్‌హోంలో గల బ్లూహాల్లో స్వీడన్ రాజు నోబెల్ బహుమతిని అందజేస్తారు.

నోబెల్ బహుమతులు పొందినవారిలో అమెరికావారే అధికం. భారతదేశానికి ఇప్పటికి ఏడు నోబెల్ బహుమతులు వచ్చాయి. సాహిత్యానికి రవీంద్రనాథఠాగూర్, భౌతిక శాస్త్రంలో సర్.సి.వి.రామన్ మరియు సుబ్రహ్మణ్య చంద్ర శేఖర్, వైద్య రంగంలో హరగోవింద ఖురానా, శాంతికి మదర్ థెరిస్సా, ఆర్థికరంగంలో అమర్త్యసేన్ ఈ నోబెల్ బహుమతిని పొందారు.

ఒకసారి ఐక్యరాజ్య సమితికి, దాని ప్రధాన కార్యదర్శి అయిన కోఫీ అన్నన్‌లకు సంయుక్తంగా ఈ నోబెల్ బహుమతిని అందించారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు కిమ్ డేజింగ్‌కు కూడా ఈ నోబెల్ బహుమతి లభించింది. వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతిని కూడా సంయుక్తంగా లెలాండ హార్ట్‌వెల్ (అమెరికా) టీమ్ హంట్ (బ్రిటన్) లకు లభించింది. క్యాన్సర్ చికిత్సకు సరికొత్త కణాలపై విశేషమైన పరిశోధన చేసి, వ్యాధి నిర్మూలనకు వీరిద్దరూ మార్గం సుగమం చేశారని కమిటీ పేర్కొంది.

సాహిత్యానికి నోబెల్ బహుమతి ఇంగ్లీషు నవలా రచయిత వి.ఎస్.పి.నైపాల్‌కు లభించింది. భారత సంతతికి చెందిన నైపాల్ పూర్తి పేరు విద్యాధర సూరజ్ పర్షాద్ నైపాల్. ఈయన పూర్వికులు భారతీయులే. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేశాడు. 1962లో తొలిసారిగా భారత్‌ను దర్శించిన నైపాల్ 1964లో “యాన్ ఏరియా ఆఫ్ డార్క్‌నెస్” అనే నవల రాశారు. తాను సాధించిన విజయాలన్నింటినీ” తాను ఉంటున్న బ్రిటన్‌కు, తన పూర్వికులు జన్మస్థానమైన భారత్‌కు అంకితమిస్తున్నాన”ని నైపాల్ ప్రకటించడం గమనార్హం.

FirstRanker.com
Firstranker's choice


i. నోబెల్ అవార్డుల ప్రదానం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

అ) 1701లో ఆ) 1801లో ఇ) 1901లో ఈ) 2001లో

ii. సాహిత్యరంగంలో నోబెల్ బహుమతిని పొందింది ఎవరు?

అ) రవీంద్రనాథ ఠాగూర్ ఆ) బాలగంగాధర తిలక్ ఇ) లాలా లజపతిరాయ్ ఈ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం

iii. నోబెల్ బహుమతులు అధికంగా పొందిన దేశం ఏది?

అ) బ్రిటన్ ఆ) ఆస్ట్రేలియా ఇ) అమెరికా ఈ) భారత్

iv. వి.ఎస్.పి.నైపాల్ ఏ సంతతివాడు?

అ) అమెరికా ఆ) భారత్ ఇ) బ్రిటన్ ఈ) ఇండోనేషియా

v. నోబెల్ బహుమతిని ప్రతి సంవత్సరం ఎప్పుడు ఇస్తారు?

అ) డిసెంబర్ 1న ఆ) డిసెంబర్ 10న ఇ) డిసెంబర్ 11న ఈ) డిసెంబర్ 21న

## విభాగం బి

3. క్రింది ప్రశ్నలలో నాల్గింటికి అడిగిన విధంగా సమాధానాలను గుర్తించి రాయండి. 4×1=4

i. కర్మధారయం అనగా ఏమి?

అ) విశేషణ, విశేష్యములతో అగు సమాసం ఆ) సంస్కృత పదములతో అగు సమాసము

ఇ) పూర్వోత్తర పదలతో అగు సమాసం ఈ) వ్యతిరేకార్థముతో అగు సమాసము

ii. "నిలువుటద్దము"..... ఏ సంధికి ఉదాహరణ?

అ) త్రికసంధి ఆ) టుగాగమసంధి ఇ) ద్విరుక్తటకారసంధి ఈ) పుంప్వాదేశసంధి

iii. త్రికములు అనగా ఏవి?

అ) ఆ ఈ ఏ లు ఆ) అ ఆ ఇ ఈ లు ఇ) య వ ర లు ఈ) ఏ ఓ అర్లు

iv. ధీరురాలు – సంధి పదాలను విడదీయండి.

అ) ధీర్ + ఆలు ఆ) ధీరు + లు ఇ) ధీర + ఆలు ఈ) ధీ + లు

v. ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ ఏది?

అ) కుట్టుసురు ఆ) కట్టెదుట ఇ) నట్టిల్లు ఈ) అన్నీ

4. క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి, కింది ప్రశ్నలలో నాల్గింటికి సమాధానం రాయండి 4×1=4

"ఇంతులు చూడగూడదని రింతె పురాణ చయంబుస్త్రీలకై"

i. పై పద్యపాదం ఏ వృత్తానికి చెందింది?

అ) చంపకమాల ఆ) శార్దూలం ఇ) మత్తేభం ఈ) ఉత్పలమాల

ii. పై పద్యపాదంలోని గణములు ఏవి?

అ) భ,ర,న,భ,భ,ర,వ ఆ) స,జ,భ,జ,జ,జ,ర ఇ) మ,స,జ,స,త,త,గ ఈ) స,భ,ర,వ,మ,య,వ

www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice
www.FirstRanker.com www.FirstRanker.com

iii. ఎన్నో అక్షరం యతి స్థానం?

అ) 1-10 అక్షరాలు    ఆ) 1-11 అక్షరాలు    ఇ) 1-13 అక్షరాలు    ఈ) 1-14 అక్షరాలు

iv. పై పద్య పాదంలోని అక్షరాలు ఎన్ని?

అ) 21 అక్షరాలు    ఆ) 19 అక్షరాలు    ఇ) 22 అక్షరాలు    ఈ) 20 అక్షరాలు

v. శార్దూల వృత్త పద్యానికి ఎన్ని పాదాలు ఉంటాయి.

అ) 2    ఆ) 6    ఇ) 4    ఈ) 12

5. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఎన్నుకొని నాల్గింటికి జవాబులు రాయండి. 4×1=4

i. సంఖ్య పూర్వ పదముగా గల సమాసం ఏది?

అ) రూపక సమాసము    ఆ) ద్విగు సమాసం    ఇ) ద్వంద్వ సమాసం    ఈ) బహుద్రీహి సమాసం

ii. "ఉపమాన ఉపమేయములకు అభేదము చెపితే" అది ఏ సమాసము?

అ) ద్వంద్వ సమాసం    ఆ) బహుద్రీహి సమాసం    ఇ) రూపక సమాసం    ఈ) ద్విగు సమాసం

iii. బహుద్రీహి సమాసానికి ఉదాహరణ ఏది?

అ) చక్రపాణి    ఆ) విద్యా గంధం    ఇ) మూడు కన్నులు    ఈ) అన్నదమ్ములు

iv. ఉభయ పదార్థ ప్రధానముగా గల సమాసం ఏది?

అ) రూపక సమాసము    ఆ) ద్వంద్వ సమాసము    ఇ) బహుద్రీహి సమాసము    ఈ) ద్విగు సమాసము

v. సమాస మనగా?

అ) సమర్థములైన పదములు ఒకే పదంగా మారటం    ఆ) పదాలలో సంధి జరుగుట

ఇ) రెండు అంతకంటే ఎక్కువ పదాలు కలియుట    ఈ) రెండు పదాలు కలిసి పోవుట

www.FirstRanker.com

6. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఎన్నుకొని నాల్గింటికి జవాబులు రాయండి. 4×1=4

i. మా పొలంలో బంగారం పండింది..... ఇందులోని అలంకారం ఏది?

అ) ఉపమాలంకారం    ఆ) అతిశయోక్త్యలంకారం

ఇ) క్రమాలంకారం    ఈ) అర్థాంతరన్యాసాలంకారం

ii. ఉపమ.... అనగా ఏమి?

అ) పోలిక    ఆ) కోరిక    ఇ) తీరిక    ఈ) తేలిక

iii. క్రమాలంకారానికి మరియొక పేరు?

అ) ముక్త పద గ్రస్తము    ఆ) వృత్త్యనుప్రాస    ఇ) యధాసంఖ్యాలంకారం    ఈ) అతిశయోక్తి

iv. "విశేష విషయాన్ని సామాన్య విషయం చేతగాని, సామాన్య విషయాన్ని విశేష విషయంతోగాని సమర్థించితే" అది ఏ అలంకారం?

అ) క్రమాలంకారం    ఆ) ఉపమాలంకారం

ఇ) అతిశయోక్త్యలంకారం    ఈ) అర్థాంతరన్యాసాలంకారం

www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice

v. అతిశయోక్తి అలంకారంలో ఏది ఉండదు?

www.FirstRanker.com www.FirstRanker.com

అ) ఉపమేయం ఆ) ఉపమానం ఇ) ఉపమావచకం ఈ) ఏదీకాదు.

7. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు ఎన్నుకొని రాయండి. 4×1=4

హరి హర బ్రహ్మల, బురిటి బిడ్డ జేసి
జోల బాడిన పురంధ్రీలలాము
యమధర్మరాజు పాశము ద్రుంచి యదలించి
పతి భిక్షగొన్న పావన చరిత్ర
ధగధగ ద్దహన మధ్యము పూల రాసిగా
విహరించియున్న సాధ్వీమ తల్లి
పతి నిమిత్తము సూర్య భగవానును దయంబు
నరికట్టి నిలుపు పుణ్యములపంట
అట్టి యొందఱో భారతాంబ యాడు బిడ్డ
లమల పతిదేవతాత్వ భాగ్యములు వోసి
పుట్టినిలు మెట్టినిలు, బెంచు పుణ్యసతులు
గలరు, భారతావని భాగ్యకల్పలతలు

ప్రశ్నలు

i. త్రిమూర్తులు ఎవరు?

అ) రామ, లక్ష్మణ, భరతులు ఆ) హరి, హర, బ్రహ్మలు ఇ) సీత, ఊర్మిళ, కౌసల్యలు ఈ) ఏదీకాదు

ii. పతి ప్రాణాన్ని రక్షించుకొన్న పావన చరిత ఎవరు?

అ) సావిత్రి ఆ) గాయత్రి ఇ) త్రినేత్రి ఈ) సౌమిత్రి

iii. సూర్యభగవానుడు ఉదయించకుండా నిలిపిన పుణ్యస్త్రీ ఎవరు?

అ) కుమతి ఆ) దయశ్రీ ఇ) సుమతి ఈ) భానుమతి

iv. 'భారతాంబ' – అంటే ఎవరు?

అ) ఆంధ్రదేశం ఆ) తమిళదేశం ఇ) మరాఠాదేశం ఈ) భారతదేశం

8. క్రింది గద్యాంశమును చదివి యిచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానములను ఎన్నుకొని రాయండి. 5×1=5

అనృతమాడుట కంటె మౌనము మేలు. పరధనాపహరణము కంటె దిరియుట మంచిది. వివేకహీనుడయిన ప్రభువును సేవించుట కంటె వనవాసముత్తమము. యాచించుకొని బ్రతుకుట కంటె మరణము శ్రేయము. సేవావృత్తి మానమును వలె, యాచనా వృత్తి సమస్త గౌరవమును హరించును. ఒకరి యిల్లు కాచి, వారి పెట్టవోతలకు దోసిలి యొగ్గి యునికియు మిక్కిలి నింద్యము – అని నానా విధముల విచారించియు లోభము త్రిప్పులకు లోనయి మరల నర్థసంగ్రహము చేయవలెనని తలచి యచ్చోటనే నిలిచితిని. లోభము మోహమును బుట్టించును. మోహము దు:ఖము పుట్టించును. కాబట్టి లోభమునకు బుద్ధిమంతుడు లోపడడు. తరువాత నేనక్కడ వదలకుంట చూచి చూడాకర్ణుడు నన్ను కఱ్ఱతో విసరివ్రేసెను. ఆ వ్రేటు దైవ వశము వలన తప్పిపోయినది, తగిలి యుండెనా యింతకు యమలోకములో పాతకాపనయి యుండనా? అనంతరమిట్లు చింతించితిని, ఆహా! ధనలోభము సర్వాపదలకు మూలముగదా! తద్వర్జనము కంటె లోకమందు సుఖమేదియులేదు. ఆశ దిగనాడిననాడే సత్పురుషుడు.

www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice

i. ఆశ దిగనాడినవాడు ఎవడు?

www.FirstRanker.com www.FirstRanker.com

అ) సత్పురుషుడు ఆ) పరపురుషుడు ఇ) విశిష్ట పురుషుడు ఈ) ధ్యాన పురుషుడు

ii. అనృతమాడుట కంటె ఏది మేలు?

అ) ధనము ఆ) బంగారం ఇ) మౌనము ఈ) దారిద్ర్యము

iii. లోభం దేన్ని పుట్టించును?

అ) కామాన్ని ఆ) క్రోధాన్ని ఇ) లోభాన్ని ఈ) మోహాన్ని

iv. యాచించుకొని బ్రతకడం కంటే ఏది శ్రేయము?

అ) ఉపవాసం ఆ) మరణం ఇ) నిద్ర ఈ) కల

v. గౌరవం – దీనికి వికృతి రూపం ఏది?

అ) గైరవం ఆ) గారవం ఇ) గౌరీయం ఈ) ఏదీకాదు

9. క్రింది గద్యాంశమును చదివి యిచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానములను ఎన్నుకొని రాయండి. 5×1=5

రాక్షస స్త్రీలు ఎన్నో రకాలుగా సీతకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆమె నిరాకరించింది. చివరికి సీతను చంపుతామని భయపెట్టారు. ఈ దు:స్థితికి సీత ఎంతో విలపించింది. శ్రీరాముడికి దూరమై బతకడంకాన్న శరీరాన్ని విడవడం మేలన్నది. ఈ మాటలను విని కొందరు రాక్షస స్త్రీలు రావణుడికి ఈ విషయం చెప్పాడానికి వెళ్ళారు. ఇంకొందరు తక్షణమే సీతను బంధించగలమన్నారు. అంతవరకు నిదురించిన త్రిజట అప్పుడే మేల్కొన్నది. త్రిజట విభీషణుని కూతురు. రాక్షస స్త్రీలను అదిలించింది. తనకు వచ్చిన కలను చెప్పింది. వేయి హంసలతో కూడిన పల్లకీమీద లక్ష్మణుడితో శ్రీరాముడు కూర్చున్నట్లు చూశాను. సముద్రం మధ్య ఒక తెల్లని పర్వతం మీద సీత కూర్చొవడం చూశాను. నూనె పూసిన శరీరంతో రావణుడు నేలమీద పడిఉండడం చూశాను. ఒక నల్లని స్త్రీ శరీరమంతా బురద పూసుకుని ఎర్రని వస్త్రములు కట్టి, రావణుని మెడకు తాడుకట్టి దక్షిణం వైపుగా ఈడ్చుకు వెళ్లడం చూశాను. వరాహం మీద రావణుడు, మొసలిమీద ఇంద్రజిత్తు, ఒంటెమీద కుంభకర్ణుడు దక్షిణదిశగా వెళ్లడం చూశాను. లంక చిన్నాభిన్నం కావడం చూశాను స్వప్నంలో విమాన దర్శనం కావడాన్ని బట్టి సీత కోరిక సిద్ధిస్తుందని. రావణునికి వినాశనం తప్పదని. శ్రీరామునికి జయం కలుగుతుందని చెప్పింది.

www.FirstRanker.com

i. త్రిజటకు కలలో రావణుడు ఎలా దర్శన మిచ్చాడు.

అ) సముద్రం మధ్యలో పడి ఉండటం ఆ) నూనె పూసిన శరీరంతో నేల మీద పడి ఉండటం

ఇ) శరీరమంతా బురద పూసికొని ఉండటం ఈ) ఎర్రని వస్త్రం కట్టుకుని ఉండటం

ii. 'చిన్నాభిన్నం' కావడం ఈ జాతీయానికి సరైన అర్థం గుర్తించండి.

అ) గొప్పగా వెలిగి పోవడం ఆ) సర్వనాశనం కావడం ఇ) పేరు ప్రతిష్టలు తెచ్చుకోవడం ఈ) పైవేవి కావు

iii. సీత కోరిక సిద్ధిస్తుందని త్రిజట ఎలా గ్రహించింది?

అ) తెల్లని పర్వతం మీద సీత కూర్చోవడం స్వప్నంలో చూసి ఆ) కలలో వేయి హంసల పల్లకి కనిపించడం

ఇ) కలలో నేల మీద పడి ఉండడం ఈ) కలలో విమాన దర్శనం కావడం

iv. ఇంద్రజిత్తు ఏ వాహనం పై దర్శనమిచ్చాడు?

అ) హింసవాహనం ఆ) వరాహం మీద రావడం ఇ) మొసలిమీద ఈ) ఒంటెమీద

v. త్రిజట తండ్రి ఎవరు?

అ) రావణాసురుడు ఆ) కుంభకర్ణుడు ఇ) ఇంద్రజిత్తు ఈ) విభీషణుడు

FirstRanker.com
Firstranker's choice
## విభాగం – బి
www.FirstRanker.com www.FirstRanker.com

10. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి 1×4=4

i. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు?

ii. అమరావతి సాంస్కృతిక వైభవాన్ని వివరించండి.

11. క్రింది వానిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్య రాయండి 1×3=3

i. మీరెక్కడున్నా, నేనెక్కడున్నా తమ పాదాలకు
ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

ii. సమస్త జీవులపట్ల దయకలిగి ఉండాలి.

12. కింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతి పదార్థం రాయండి 1×6=6

i. "ఆ–యేమీ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా? యే హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే?
మా యాజ్ఞన్ గమనింపవో? జయ మదోన్మాదంబునన్ రేగి, నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్యమోర్వన్ జుమీ"

ii. అనవుడు నల్లనవ్వి కమలాలన యిట్లను లెస్సగాక యో
మునివర! నీవు శిష్య గణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచిన గామధేనువుం
బనిగొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్.

13. కింది వానిలో ఒకప్రశ్నకు జవాబు రాయండి. 1×4=4

i. మాణిక్యవీణ కవితా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

ii. మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

14. కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 1×3=3

i. హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే?

ii. రేపాడి మేలుకని యేనే పాపాత్ముని ముఖంబు నీక్షించితినో?

15. కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×4=8

i. దశరథుడు చేసిన పుత్రకామేష్టి యజ్ఞ ఫలితమేమిటి?

ii. శ్రీరాముని పితృభక్తిని, సత్యానురక్తిని వివరించండి.

iii. వాలి సుగ్రీవుల యుద్ధాన్ని వివరించండి.

iv. హనుమంతుడు రామునికి సీత జాడను నివేదించిన వృత్తాంతాన్ని రాయండి.

www.FirstRanker.com

FirstRanker.com
Firstranker's choice

కింది సూచించిన చిరునామాకు, విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి 1×5=5

www.FirstRanker.com www.FirstRanker.com

రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై స్పందించి రైతులకు తగిన సహాయము అందిస్తూ. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేలా కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులకు లేఖ రాయండి.

17. కింది వానిలో ఒక అంశాన్ని వివరిస్తూ 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి. 1×7=7

i. ప్రకృతి వైపరీత్యాలు

ii. గ్రంథాలయాలు

iii. క్రీడలు–లాభాలు

iv. స్వచ్ఛభారత్

×–×–×

www.FirstRanker.com

www.FirstRanker.com